# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :129 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: మంగళవారం 16-07-2024 పేజీలు:4 వెల: 2.00


## ఎస్‌బిఐ వడ్డీరేట్లు పెంపు...

న్యూఢిల్లీ,దేశీయ అతిపెద్ద బ్యాంక్ 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసీఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల (0.10 శాతం) వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలవుతాయని ఎస్‌బీఐ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఏడాది కాలవ్యవధి గల ఎంసీఎల్‌ఆర్‌ను 8.75 శాతం నుంచి 8.85 శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95 శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బీఐ పెంచింది. దీంతో ఎంసీఎల్‌ఆర్ ఆధారిత లోన్ల ఈఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బీఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసీఎల్‌ఆర్‌కు అనుసంధా నించి ఉన్నాయి. ఎంసీఎల్‌ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వ్ రేషియో (సీఆర్‌ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని

# పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసా ప్రజల కోసమే..



హనుమకొండ : ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకం అవగాహన సదస్సుకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరయ్యారు. రైతు భరోసా విధివిధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మక మైన హామీలను నెరవేర్చిందన్నారు. మాది ప్రజా ప్రభుత్వంమని, ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే ప్రతీ పైసా ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు పెడతామన్నారు. అడ్డుగోలుగా వాటిని దుర్వినియోగం చేయమని తెలిపారు.

రైతు బంధులోనూ అక్రమాలు ..

రైతు బంధులో తప్పులు జరిగాయని మంత్రి సీతక్క అన్నారు. నిజానికి వ్యవసాయం చేసిన రైతులకు కాకుండా పట్టాలు ఉన్న వారికి మాత్రమే రైతు బందు గతంలో ఇచ్చారన్నారు. పట్ట బందు గానే మారిందన్నారు. 40 ఏళ్ల క్రితం భూము అమ్ముకొని పేరు మరకపోవడం తో సాగు చేసే రైతులకు పెట్టు బడి రాలేదన్నారు. ఈ లాంటి సదస్సులో గతంలో జరిగిన లోపాలను సరి చేసి నిజమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సు మంచి వచ్చే సూచనతో రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

నిజమైన రైతులకే భరోసా

మరోవైపు మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. రైతు బంధు పథకం లో భూ స్వాముల లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వం హయం లో భూ స్వాముల కు లక్షల రూపాయలు పొందారన్నారు. నిజమైన రైతులకు ఆడాల్సిన పెట్టుబడి సహాయం ఆడలేదన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు సబ్సిడీలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగిందన్నారు. పశువులకు కూడా ఇన్స్యూరెన్స్ చేయించాలన్నారు. పశువులు చనిపోతే రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, ఎం ఎల్ సి బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవురి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశశ్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, మురళి నాయక్, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఆదనవు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చెప్పే మాటల ముందు కల్కి సినిమా కూడా పనికి రాదు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి చెప్పే మాటల ముందు కల్కి సినిమా కూడా పనికి రాదు అని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ విమ ర్శించారు. రేవంత్ రెడ్డి మార్పు అనే పిచ్చిలో పడిపోయాడు అని ఆయన ధ్వజ మెత్తారు. తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడారు. త్రీడీ అద్దాలు లేకుండానే త్రీడీ మూవీ చూపిస్తున్నాడు.. న్యూయార్క్ సిటీ తల దాన్నే విధంగా మహేశ్వరంలో సిటీ చేస్తా అన్నాడు..న్యూయార్క్ సిటీ కట్టడానికి 200 ఏళ్లు పట్టింది. శంషాబాద్‌లో మెడికల్ టూరిజం హబ్ అంటాడు.. ఏం చేస్తే అక్కడ హబ్ కట్టి అని కేపీ నిలదీశాడు. రాచకొండలో ఫిల్మ్ ఇండస్ట్రీ కడతా అంటున్నాడు..సీఎం మాటలు ఎలా ఉన్నాయ్ అంటే ఉట్టికి ఎక్కలేని వాడు స్వ ర్గానికి ఎక్కినట్టు ఉందంటూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమ ర్శించారు. గతంలో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నాలాల సమస్యను పరిష్కరించుకున్నాం. ట్రాఫిక్ సమస్య లేకుండా చేశాం.మున్సిపల్ శాఖను తన వద్ద ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు.మార్పు అనే మాయలో పడి పరిపాలనను గాలికి వదిలేశాడు.రేవంత్ రెడ్డి పిచ్చిలో పడి



పేర్లు మారుస్తున్నాడు కానీ పని ఏం చేయాలో తెలియట్లేదు. గ్రౌండ్ రిపోర్ట్ తీసుకొని గతంలో అసంపూర్తిగా ఉన్న పనులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి.. కొత్త పనులు జరగాలి అనేది మర్చిపోయి, మార్పు అనే దాన్ని పట్టుకుని పేర్లు మారుస్తున్నాడు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ధ్వజమెత్తారు.

# ఒక్క ఓటమికే.. అంత భయమేల జగన్ ?




మంగళగిరి: సీఎంగా పనిచేసిన వ్యక్తి.. ఒక్క ఓటమితో అసెంబ్లీలో కూర్చోకుండా వెళ్లిపోయారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌పైడిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటమి.. మనిషిని అలా భయపెడుతుందని, దీనితో పోల్చితే జనసేన పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు. మనలాగే దెబ్బలు తింటే కనీసం 15 రోజులు కూడా పార్టీ నడిపేవారా అనిపిచిందన్నారు.మ ంగళగిరిలో సోమవారం పార్టీ తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులను జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సత్కరించారు. వైసీపీ సహా ఏ పార్టీ వారైనా ప్రత్యర్థులే తప్ప.. శత్రువులు కాదన్నారు. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిదికాదన్నారు. జన బలం ఉండి, ఒక్క సీటు గెలుచుకోలేని పరిస్థితుల్లో ప్రస్తుతం 100 శాతం గెలిచామన్నారు.175 సీట్లతో పోల్చితే 21 సీట్లు పెద్ద సంఖ్య కాదని పవన్ కళ్యాణ్ అన్నారు. కూటమి 164 సీట్లు గెలవడానికి, మనం తీసుకున్న 21 సీట్లు వెన్నుముకగా నిలిచాయన్నారు. బాధ్యతలు మోసే ప్రతీ ఒక్కరికీ తాను అండగా ఉంటానని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు.

ఎవరికీ భయ పడొద్దు

అప్పటి పార్లమెంటు సభ్యుడు రఘురామకృష్ణరాజును హైదరాబాద్‌లో బంధించి మరీ గుంటూరు తీసు కొచ్చారని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. కస్టడీలో ఆయనను కొట్టిన తీరు దారుణమన్నారు. అంతేకాదు నాలుగు దశాబ్దాలుగా పని చేసిన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబును జైలులో పెట్టించారన్నారు.ఇలాంటి నేపథ్యంలో ఐదు కోట్ల మందికి వెన్నుదన్నుగా జనసేన నిలిచిందన్నారు. రోడ్ల మీదకు రావాలంటే ఒకప్పుడు భయపడేవాళ్లమని, ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నూరి పోశామన్నారు. బాధ్యతలు మోసే ప్రతీ ఒక్కరికీ తాను అండగా ఉ ంటానన్నారు. పనిలోపనిగా కార్యకర్తలను సున్నితంగా హెచ్చరించా రు జనసేనాని. మనకు సంస్కారం కావాలని, రౌడీయిజంతో భయపెట్టాలని చూస్తే వదులుకునేందుకు సిద్ధమన్నారు జనసేనాని. నా మాటలను మంచి మనసుతో అర్థం చేసుకోవాలన్నారు. మహిళా నేతలను సోషల్‌మీడియాలో కించపరిచినా యాక్షన్ తప్పదన్నారు.

మచ్చలేకుండా పని చేద్దాం – నాదెండ్ల మనోహర్

పార్టీని అంచెలంచెలుగా పెరిగేలా చేయడంలో అధినేత పవన్ కల్యాణ్ చాలా ఓపికతో.. వ్యూహంతో వ్యవహరించారని జనసేన పీఏసీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ఉన్నాం.. మిత్రపక్షాలతో సమన్వయంతో వెళ్లాలన్నారు.. క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బంది.. మచ్చ రాకుండా అందరూ పని చేయాలని సూచించారు.. పదవులు మనకొచ్చాయి.. కానీ, మనకోసం పని చేసిన జనసైనికులు, వీర మహిళలను మరువద్దు అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి. పార్టీ మీద, ప్రభుత్వం మీద దుష్ప్రచారం మొదలు పెడతారు.. తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

మొక్కలను నాటి..పచ్చదనం పెంచాలి

## ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

కామారెడ్డి, వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. వన సంరక్షణలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులు తప్పకుండా మొక్కలు పెంచాలన్నారు. ఇలా అయినా కొంత పచ్చదనం దోహదపడగల దన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అన్నారు.ప్రతీ గ్రామంలో ఈజీఎస్ అధికారులతో నర్సరీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో స్థలాలను ఎంపిక చేస్తున్నా మన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, వన సంరక్షకుల ఆధ్వర్యంలో మొక్కలను పెంచుతామన్నారు.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

హైదరాబాద్,జూలై 15, తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగలు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉ ద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్–1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యానన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. ఇదిలావుంటే నిరుద్యోగ యువకులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దుర్మార్గ పూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మండిపడ్డారు. వారి సమస్యలను సానుకూల ధృక్పథంతో నెరవేర్చాల్సింది పోయి నిర్భంధం పెడతూ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల డిమాండ్ల కోసం సెక్రటేరియేట్ ముట్టడికి ప్రయత్నించిన రాజారాం యాదవ్ సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయటాన్ని కేటీఆర్ ఖండించారు. రాజారాం యాదవ్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని నమ్మబలికిన సర్కార్ ఇప్పుడు వారిని గాలికి వదిలేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావటం, శాంతియుతంగా ఆందోళన చేయటం కూడా ఈ ప్రజాపాలన నిషేధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం అణిచివేత ధోరణిని సాగిస్తుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన రాజారాం యాదవ్ సహా మిగతా విద్యార్థి నాయకులందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ వారిని ఇప్పుడు పట్టించుకోవటం మానేసిందని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించకుంటే ఏ నిరుద్యోగులను రెచ్చగొట్టి గద్దెనెక్కారో ఇప్పుడు వాళ్లే ఈ ప్రభుత్వం పతనానికి కారణమవుతారన్నారు. నిరుద్యోగ డిమాండ్లను పరిశీలించకుండా ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే తప్పకుండా బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్...




హైదరాబాద్,జూలై15: ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30–40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

తెలంగాణాకు భారీ వర్ష సూచన

తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబా ద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానం గా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉ ంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# నాపై దుష్ప్రచారం చేసేది వైసీపీ నేతలైనా సరే వదిలిపెట్టను..

అమరావతి, ఏపీలోని కొత్త ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాక్షస పాలనను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. వైజాగ్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ప్లాన్ ప్రకారం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి విమర్శించారు. తన పేరు, ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తనపై దుష్ప్రచారం చేస్తున్నవారు ఎంతటి వారైన వదిలిపెట్టమని హెచ్చరించారు. దుష్ప్రచారం చేసేది తమ పార్టీ వాళ్లయినా సరే వదలనని అన్నారు. తనను భయపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నామని వెనక్కి తగ్గమని అన్నారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఎన్నికలు జరిగినా మేమే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేవారు. అధికారంలోకి వస్తాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు.ఓ ఆదివాసీ మహిళకు ద్రోహం చేసేలా



వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తమ పార్టీలోని కొందరు కూడా తనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. నాపై కుట్రలు చేస్తున్న వాళ్లందరికీ బుద్ధి చెబుతానని అన్నారు. వీరిపై పార్లమెంట్‌లో ప్రివిలేషన్ మోషన్ ఇస్తా.. పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. దీనిపై పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడతానని చెప్పారు.

## సంపాదకీయం

మంగళవారం 16-07-2024

# చరవాణి చెరలో బాల్యం

ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలో సెల్‌ఫోన్ల ఆగమనం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. దీనికి మన దేశమే మినహాయింపు కాదు. సెల్‌ఫోన్‌లు అనేక ప్రయోజనాలను అందించినప్పటికీ, బాల్యంపై పడుతున్న వాటి ప్రభావం ఆందోళన కలిగిస్తుంది. ఫోన్లకు సంబంధించిన అతిపెద్ద మార్కెట్లలో మన దేశం కూడా ఒకటి. నానాటికి పెరుగుతున్న యువ జనాభా కారణం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రకారం.. దేశంలో 2023 నాటికి 100 కోట్లకు పైగా ఫోన్ వినియోగదారులు ఉన్నారు. వీరిలో అత్యధికులు యువకులే. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఏఎంఏఐ) 2022లో నిర్వహించిన సర్వే ప్రకారం.. దేశంలోని ఇంటర్నెట్ వినియోగదారులలో 40 శాతం మంది 12-29 ఏండ్ల మధ్య వయసున్నవారే. ఇది పిల్లలు, యుక్తవయస్కులలో మొబైల్ ఫోన్ల వాడకాన్ని చెప్పవలసి ఉంటుంది. నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సీపీసీఆర్) 2023 నాటి సర్వే ప్రకారం.. పద్దెనిమిది ఏండ్ల కంటే తక్కువ వయసున్న పాఠశాల పిల్లల్లో 42.9 శాతం మంది సోషల్ మీడియా ఖాతాలను కలిగి ఉన్నారు. 79 శాతం మంది రోజులో కనీసం రెండు గంటలు ఫోన్లలో గడుపుతున్నారు. అంతేకాదు, 62.6 శాతం మంది తమ తల్లిదండ్రుల ఫోన్లను ఉపయోగిస్తున్నారు.. 30.2 శాతం మంది ఇంటర్నెట్ ఆధారిత సొంత ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మాధ్యమాల్లో చాటింగ్ చేయడానికి 52.9 శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారని సర్వేలో తేలింది. సెల్‌ఫోన్ల వినియోగం అనేది ముఖ్యంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. వివిధ అప్లికేషన్లు విద్యా వనరులను అందుబాటులోకి తెచ్చాయి. అలాగే పట్టణ, గ్రామీణ విద్య మధ్య అంతరాన్ని తగ్గించాయి. మరీ ముఖ్యంగా కోవిడ్ సమయంలో అన్ని పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు ఆన్‌లైన్‌లో భోధనకు మారినందున ప్రతిఒక్కరికి ఫోన్ అనివార్యమైంది. 2021లో యూనిసెఫ్ జరిపిన ఒక అధ్యయనం ప్రకారం.. దేశంలో 67 శాతం మంది పిల్లలు లాక్‌డౌన్ సమయంలో రిమోట్ లెర్నింగ్ మొబైల్ పరికరాలను ఉపయోగించారు. విద్యాపరమైన ప్రయోజనాలు కనిపించే ఫోన్‌ను అదేపనిగా వాడటం వల్ల పిల్లల్లో అనేక మానసిక సమస్యలు వస్తున్నాయి. నేషనల్ ఇన్‌ హెల్త్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఆఫ్ మెంటల్ న్యూరోసైన్సెస్ 2020లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. సోషల్ మీడియా, గేమింగ్ యాప్‌లకు వ్యసనపరులు కావడమే ఈ మానసిక సమస్యలకు కారణం. కంటి అలసట, నిద్రలేమి లాంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి. శారీరక, మానసిక దుష్ప్రభావాలతో పాటు సామాజిక అభివృద్ధిని కూడా ఫోన్లు ప్రభావితం చేస్తున్నాయి. ఒంటరితనానికి అలవాటు పడి సామాజిక నైపుణ్యాలను కోల్పోతుండటం ఆందోళన. ఈ తరహా మార్పులు భావితరాల అభివృద్ధికి నిరోదకంగా మారే ప్రమాదం లేకపోలేదు. తల్లిదండ్రులు కూడా దీని గురించి ఆందోళన చెందుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు సమయపాలనకు సంబంధించి కొన్ని నిబంధనలు విధిస్తున్నప్పటికీ, వాటిని అమలు చేయడం సవాలుగా మారుతోంది. చాలామంది ఆన్‌లైన్‌లో అభ్యసనం మాటున అశ్లీలం వీక్షించి, బంగారు భవితకు ఆదిలోనే సమాధి పొందుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. ఈ వ్యసనానికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉన్నది. పెద్దల పర్యవేక్షణలో రోజూ 2 గంటలకు మించి ఫోన్లు వాడకుండా చూడాలి. దానితో పాటు పిల్లలు ఆటలో నిమగ్నమయ్యేలా చేయడం ద్వారా వారిని యాంత్రిక జీవన విధానం నుండి బయటకు తీసుకురావచ్చు. ఆటల ద్వారా వారిలో మానసికోల్లాసాన్ని కలిగించవచ్చు. సవాల్‌గా మారుతున్న ఈ సమస్యను తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన రూపకర్తలతో కూడిన బహుముఖ విధానం అవసరం. పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా అభ్యున్నతిపై ప్రతికూల సాంకేతికతను తగ్గించవచ్చు. డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడటంతో పాటు యువ జనాభా ఆరోగ్యం, శ్రేయస్సు, సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తప్పనిసరి.

# అది ధృతరాష్ట్ర కౌగిలి ! బీజేపీతో జట్టు కట్టిదారుణంగా దెబ్బతిన్న పార్టీలు



న్యూఢిల్లీ : బీజేపీది ధృతరాష్ట్ర కౌగిలి అన్న నానుడి ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో మరోసారి రుజువైంది. పలు భాగస్వామ్య పక్షాలు కనుమరుగైపోగా, మరికొన్ని ప్రాభవాన్ని కోల్పోయాయి. రాష్ట్రాల్లో బీజేపీని వ్యతిరేకిస్తూ, కేంద్రంలో కొమ్ముకాసిన పార్టీలూ మట్టికరిచాయి. అవసరార్థం చేతులు కలిపిన టీడీపీ, జేడీయూ, ఎల్జేపీ పార్టీలే కమలదళాన్ని ఆదుకున్నాయి. అవి కూడా గతంలో బీజేపీపై కత్తులు నూరినవే. వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న ప్రత్యేక ప్యాకేజీ డిమాండ్లు ఇప్పుడు మోడీ-షా ద్వయానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. 2014లో నరేంద్ర మోడీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు బీజేపీకి 24 మిత్రపక్షాలు ఉండేవి. ఆ తర్వాత వాటిలో పలు పార్టీలు ఎన్డీఏతో సంబంధాలు తెంచుకున్నాయి. మోడీ తన అవసరార్థమే పొత్తులు పెట్టుకుంటారని, అవసరం తీరిన తర్వాత కరివేపాకులా వదిలేస్తారని మిత్రపక్షాలు భావించడమే దీనికి కారణం.

నాడు సంకీర్ణ ధర్మాన్ని పాటించారు

అంతకుముందున్న ప్రభుత్వాలన్నీ సంకీర్ణ ధర్మాన్ని పాటించేవి. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కొద్దికాలమే అధికారంలో ఉన్నప్పటికీ కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రకారం పాలన సాగించింది. భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయ కమిటీ ఉండేది. ఆ తర్వాత యూపీఏ కోసం వామపక్ష నేతలు, పి.చిదంబరం కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కూటమికి కూడా సమన్వయ కమిటీ ఉండేది. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వానికి పరిపాలనకు సంబంధించి జాతీయ అజెండా ఉంది. దీనిని జస్వంత్ సింగ్ రూపొందించారు. 1999లో ఈ అజెండాను సవరించారు. సమాఖ్య సామరస్యాన్ని కాపాడతామని, మైనారిటీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని అందులో హామీ ఇచ్చారు. వాజ్‌పేయి రెండోసారి అధికారాన్ని చేపట్టినప్పుడు సమన్వయ కమిటీని ఏర్పాటు చేయలేదు. అయితే తరచూ మిత్రపక్షాలతో సమావేశమై వారి డిమాండ్లపై చర్చించే వారు.

అదే మోడీ తరహా పాలన

2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమన్వయ కమిటీ ఊసే లేదు. భాగస్వామ్య పక్షాలతో కానీ, పార్టీ సహచరులతో కానీ చర్చించిన దాఖలాలూ లేవు. ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను ఆయనే నిర్ణయించారు. నిపుణుల కమిటీ రూపొందించిన విధానాలు, కార్యక్రమాలను ప్రభుత్వం తరఫున ఆయనే ప్రకటించే వారు. చివరికి అదే ఎన్డీఏ విధానమై పోయింది. భాగస్వామ్య పక్షాలు, చివరికి పార్టీ ఎంపీల మాటకు విలువే లేకుండా పోయింది. వారందరూ మోడీ చెప్పిన దానినే ప్రభుత్వ విధానంగా ఆమోదించే వారు. 2002లో గుజరాత్ మారణహోమం జరిగినప్పటి నుండి ఇదే మోడీ తరహా పాలన అయింది.

ఆయన వైఖరే కారణం

ఎన్డీఏను భాగస్వామ్య పక్షాలు విడిచిపెట్టడానికి మోడీ వైఖరే ప్రధాన కారణమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు. 2014, 2019లో మిత్రపక్షాల డిమాండ్లను మోడీ పెడచెవిన పెట్టారు. ఆయనకు సభలో పూర్తి మెజారిటీ ఉండడమే దీనికి కారణం. తమ మనుగడే ప్రశ్నార్థకం అవడంతో మిత్రపక్షాలు అనేక ఎన్డీఏకు గుడ్‌బై చెప్పాయి.

బాబు వర్సెస్ షా

స్నేహబంధం చెడిపోయిన తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, చంద్రబాబు కొన్ని నెలల పాటు పరస్పరం విమర్శలు, ఆరోపణలు చేసుకున్నారు. 2019లో షా మాట్లాడుతూ చంద్రబాబుకు ఎన్డీఏ తలుపులను శాశ్వతంగా మూసేశామని చెప్పారు. చంద్రబాబు త్వరలోనే ఎన్డీఏ గూటికి చేరతారని షా అంచనా వేశారు కానీ అది జరగలేదు. షా మాటకు ప్రతిగా చంద్రబాబు 'దక్షిణాదిన ఖాతా తెరిచేందుకు బీజేపీని ఎన్నటికీ అనుమతించం' అని భీషణ ప్రతిజ్ఞ చేశారు. చంద్రబాబు కంటే అతి పెద్ద అవకాశవాది మరొకరు ఉండరని షా ఎద్దేవా చేశారు. ఆయన పెద్ద అవినీతిపరుడని ఆరోపించారు. తన కుమారుడికి పదవులు కట్టబెట్టడం పైనే చంద్రబాబుకు ఆసక్తి ఎక్కువ అని విమర్శించారు. '2014కు ముందు ఈ అమిత్ షా ఎక్కడున్నారు? ఆయన చరిత్ర ఏమిటి? నేను చాలా మాట్లాడగలను. సరైన సమయంలో మాట్లాడతా' అని చంద్రబాబు ప్రతి సమాధానం ఇచ్చారు. ఇలా వారిద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఇప్పుడు ఇరు పక్షాలు మరోసారి చెట్టాపట్టాలు వేసుకొని తిరుగుతున్నాయి.

దారుణంగా దెబ్బతిన్నాయి

సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ మాదిరిగానే దాని విధేయులైన మిత్రపక్షాలు కూడా ఎదురు దెబ్బలు తిన్నాయి. విశ్లేషణ కోసం బీజేపీ మిత్రపక్షాలను నాలుగు గ్రూపులుగా విభజిద్దాం. మొదటి గ్రూపులో బీజేపీతో సంవత్సరం, అంతకంటే ఎక్కువ కాలం స్నేహం చేసిన ఎన్సీపీ (అజిత్), శివసేన (షిండే), అసోం గణపరిషత్, తమిళనాడులోని మూడు అన్నా డీఎంకే వర్గాలు. ఈ పార్టీలన్నీ దారుణంగా దెబ్బతిన్నాయి.

ఈ మూడు పార్టీలే ఆదుకున్నాయి

రెండో గ్రూపులో ఉన్న పార్టీలు జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ, తెలుగుదేశం. ఈ మూడు పార్టీలు గతంలో ఎన్డీఏ మిత్రపక్షాలే. ఆ తర్వాత వివిధ కారణాలతో ఎన్డీఏకు గుడ్‌బై చెప్పాయి. ఈ మూడు పార్టీలతో ఎన్నికలకు ముందే బీజేపీ పొత్తు పెట్టుకుంది. ఈ పొత్తు సత్ఫలితాలను ఇచ్చింది. జేడీయూకు 12, టీడీపీకి 16, చిరాగ్ పార్టీకి ఆరు స్థానాలు లభించాయి. ఈ మూడు పార్టీల మద్దతు కారణంగానే బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

రాష్ట్రంలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

ఇక మూడో గ్రూపులో వైఎస్సార్‌సీపీ, బిజూ జనతాదళ్, బీఆర్ఎస్ ఉన్నాయి. ఇవి ఆయా రాష్ట్రాల్లో అధికార పార్టీలు. అవి స్థానికంగా బీజేపీతో పోరాడినప్పటికీ పార్లమెంటులో కీలక సమయాలలో ఆ పార్టీకే కొమ్ము కాశాయి. ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకాశ్మీర్‌కు లభించిన స్వయం ప్రతిపత్తి రద్దు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్ట సవరణలు, పౌరసత్వ సవరణ చట్టం ఓటింగుకు వచ్చినప్పుడు, అవిశ్వాస తీర్మానాల సమయంలో ఎన్డీఏకు మద్దతు తెలిపాయి. నవీన్ పట్నాయక్, జగన్ రెడ్డి, చంద్రశేఖర్ రావు ఏమి ఆశించి ఎన్డీఏకు మద్దతు ఇచ్చారో తెలియడం లేదు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు భయపడ్డారా? అధికార పక్షం వైపు ఉంటే సురక్షితమని భావించారా? కారణమేదైనా ఈ మూడు పార్టీలూ ఎన్డీఏకు మద్దతు ఇచ్చాయి. అయితే ఈ మూడింటినీ ఓటర్లు తిరస్కరించడం గమనార్హం. బీఆర్ఎస్, బీజేడీ పార్టీలకు లోక్‌సభలో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. వైఎస్సార్‌సీపీ కేవలం నాలుగు స్థానాలకే పరిమితమైంది. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ ప్రతిపక్షం వైపే ఉంటానని పట్నాయక్ ఇప్పుడు చెబుతున్నారు. బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని కార్యకర్తలకు ఆయన ఉద్బోధించారు.

ఈ పార్టీలూ మట్టి కరిచాయి

ఇక్కడ నాలుగో కేటగిరీ గురించి చెప్పుకుందాం. ఒకప్పుడు బలమైన అనుయాయులుగా ఉండి, ఆ తర్వాత అప్పుడప్పుడు మద్దతు ఇచ్చిన వారు ఈ కేటగిరీ కిందికి వస్తారు. 1996 నుండి శిరోమణి అకాలీదళ్ పార్టీ బీజేపీకి మిత్రపక్షంగా ఉంటోంది. 24 సంవత్సరాల పాటు బీజేపీకి మద్దతు ఇచ్చిన ఆ పార్టీ 2020 సెప్టెంబరులో రైతుల ఆందోళన నేపథ్యంలో దోస్తీ కటీఫ్ చెప్పింది. కానీ అప్పటికే ఆలస్యమైంది. బీజేపీతో సుదీర్ఘ కాలం చెలిమి చేయడంతో ఆ పార్టీ స్థానాన్ని వేరే పార్టీలు ఆక్రమించాయి. ఇప్పుడు వంద సంవత్సరాల నాటి ఆ పురాతన పార్టీ అంతర్గత కుమ్ములాటలతో విలవిలలాడుతోంది. తమిళనాట అన్నా డీఎంకే పరిస్థితి కూడా అలాగే ఉంది. ఆ పార్టీ చాలా కాలం పాటు బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మోడీ అవలంబించిన విభజన రాజకీయాలు అన్నా డీఎంకే పునాదిని కదిలించాయి. ఈ పార్టీలోని కొన్ని చిన్న చిన్న గ్రూపులు ఇప్పటికీ బీజేపీకి మద్దతు ఇస్తుండగా ఎడపాడి పళనిస్వామి నేతృత్వంలోని బలమైన గ్రూపు గత సెప్టెంబరులో కమలదళంతో సంబంధాలు తెంచుకుంది. జమ్మూకాశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటు కోసం మహబూబా ముఫ్తి నేతృత్వంలోని పీడీపీ కమలదళంతో పొత్తు పెట్టుకుంది. కానీ అది ఎంతో కాలం సాగలేదు. 2018 జూన్‌లో ఆ సంకీర్ణానికి తెర పడింది.

సార్వత్రిక ఎన్నికల్లో బీఎస్పీ పూర్తిగా కనుమరుగు కావడానికి వేరే కారణాలు ఉన్నాయి. ఈడీ, సీబీఐ భయంతో ప్రతిపక్షాల ఓట్లు చీల్చి, బీజేపీకి లబ్ది చేకూర్చేందుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి అభ్యర్థులను నిలిపారు. ఫలితంగా ఒకప్పుడు యూపీలో అధికార పార్టీగా ఉన్న బీఎస్పీ 2.04 శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ పార్టీకి దిగువసభలో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. హర్యానాలో బీజేపీకి చాలా కాలం నుండి మిత్రపక్షంగా ఉన్న దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీ పార్టీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది.


నాడు మోడీపై చంద్రబాబు విమర్శలు

ఇప్పుడు ఎన్డీఏతో జట్టు కట్టిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు 2018లో ఆ కూటమిని వదిలి పెట్టారు. మిత్రపక్షాలతో సమావేశం కావడానికి కూడా మోడీకి సమయం దొరకడం లేదని అప్పుడు చంద్రబాబు ఆరోపించారు. అంతేకాదు%ొ%మోడీ గర్విష్టి అని, నిరంకుశుడని నిందించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ఎప్పటి నుండో డిమాండ్ చేస్తోంది. అందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. అప్పుడు చంద్రబాబు ఏమన్నారంటే 'మోడీ మిత్రపక్షాలకు హామీలు ఇస్తారు. ఆ తర్వాత వాటిపై వెనకడుగు వేస్తారు'.

ప్రత్యేక ప్యాకేజీ డిమాండ్లతో తలనొప్పులు

ఇప్పుడు మళ్లీ చంద్రబాబు దగ్గరకు వద్దాం. ఆయన చాంతాండంత డిమాండ్ల చిట్టా పట్టుకొని రాజధానికి వచ్చారు. ప్రధానిని, మంత్రులను కలిసి విజ్ఞాపనలు అందించారు. ముఖ్యంగా ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని అభ్యర్థించారు. అయితే ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇవే రకమైన డిమాండ్లు వస్తున్నాయి. బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని జేడీయూ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. జేడీయూ డిమాండ్‌కు చిరాగ్ కూడా మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పాలనలోని కర్నాటక, వామపక్షాల ఏలుబడిలో ఉన్న కేరళ కూడా ప్రత్యేక ప్యాకేజీ కోసం డిమాండ్ చేస్తున్నాయి. 2020 నుండే ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, పంజాబ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ప్రత్యేక ప్యాకేజీని కోరుతున్నాయి. మోడీ-షా ద్వయానికి ఇప్పుడు ఈ ప్రత్యేక ప్యాకేజీ డిమాండే తలనెప్పి తెచ్చి పెడుతోంది.

# అబ్రహాం లింకన్ నుంచి కెనడీ దాకా..



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై ఎన్నికల ప్రచారం సందర్భంగా హత్యాయత్నం సంచలనం రేపింది. ఇంతకు ముందు కూడా అమెరికాలో అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ప్రధాన పార్టీల అభ్యర్థులే లక్ష్యంగా పలుమార్లు హింసాత్మక దాడులు జరిగాయి. దాడుల కారణంగా ఏకంగా నలుగురు అధ్యక్షులు మరణించారు.. హత్యాయత్నాలతో పలువురు గాయపడ్డారు.

-1865: హత్యకు గురైన అమెరికా మొదటి అధ్యక్షుడు అబ్రహం లింకన్. 1865, ఏప్రిల్ 14న ఆయన తన భార్యతో కలిసి వాషింగ్టన్‌లోని ఫోర్డ్స్ థియేటర్‌లో ప్రత్యేకంగా హాజరైన సమయంలో జాన్ వైక్స్ అనే వ్యక్తి కాల్పులు జరిపాడు. తలలో బలమైన గాయంతో లింకన్ తర్వాతి రోజున మరణించారు. నల్లజాతీయుల హక్కుల కోసం మద్దతు తెలపడమే ఆయన హత్య వెనుక కారణమని దర్యాప్తులో తేలింది.

-1881: అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే అధ్యక్షుడు జేమ్స్‌ఫీల్డ్ హత్యకు పాల్పడ్డారు. 1881, జూలై 2న న్యూ ఇంగ్లండ్‌లోని ఓ రైల్వే స్టేషన్‌లో ఆయనపై చార్లెస్ గిటౌ అనే వ్యక్తి కాల్పులకు పాల్పడ్డాడు. తర్వాత కొద్ది వారాలకు గార్ఫీల్డ్ మరణించారు.

-1901: సెప్టెంబర్ 6న న్యూయార్క్‌లోని బఫెలో ప్రసంగించిన తర్వాత అధ్యక్షుడు విలియం మెకెన్లీపై కాల్పుల ఘటన చోటుచేసుకున్నది. ప్రజలకు షేక్‌హ్యాండ్ ఇస్తున్న నైతిక పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో మెకెన్లీ ఛాతిపై లియోన్ అనే 28 ఏండ్ల నిరుద్యోగి రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. మెకెన్లీ తర్వాత వారం మరణించారు.

-1963: డల్లాస్ పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ కాన్వాయ్‌పై దాడి జరిగింది. దుండగుడి కాల్పుల్లో తీవ్ర గాయాలైన కెనడీని పార్క్‌ల్యాండ్ దవాఖానకు దృశ్యం. ఆ తర్వాత ఆయన మరణించారు.

# సినీ నటులపై వ్యక్తిగత దాడి...

హైదరాబాద్, నటులు, వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా వ్యక్తిగత విమర్శలు, అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా తెలిపింది. ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని ఎక్స్‌వేదికగా పోస్ట్ చేసింది. జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచినా లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్ఎడిట్007 యూట్యూబ్ ఛానళ్లు రద్దు చేసిన జాబితాలో ఉన్నాయి. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48గంటల్లో తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల విజ్ఞప్తి చేశారు. ట్రోలింగ్ వీడియోలను డిలీట్ చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ఓ తండ్రి-కుమార్తెపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ వీడియో పోస్ట్ చేసిన యూట్యూబర్లపై విష్ణు మండిపడ్డారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే ఊరుకోబోమన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. 'ట్రోలింగ్ వీడియోలు చేసే వారికి, అసభ్యకరమైన వీడియోలు చేసే వారికి ఒక 48 గంటలు మాత్రమే సమయం ఇస్తున్నా. దయచేసి అలాంటి వీడియోలన్నీ తక్షణమే తొలగించండి. ఒకవేళ మీరు తొలగించకపోతే సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేస్తాం. అలాగే మీ యూట్యూబ్ ఛానళ్లు బ్యాన్ అయ్యేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరపున ఈ మేరకు మేము అప్పీల్ చేస్తున్నాం. సోషల్ మీడియాలో నటీనటుల మీద ట్రోలింగ్ వీడియోలు చేసినా, డార్క్ కామెడీ పేరుతో వీడియోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరుతున్నా అని మంచు విష్ణు వీడియోలో విజ్ఞప్తి చేశారు.

# ఇంద్రభవనంలా జగన్ ఇల్లు

అమరావతి,అమరావతిలోని మాజీ సిఎం జగన్ ఇల్లు ఇప్పుడు టూరిస్ట్ స్పాట్‌గా మారింది. తెలంగాణలో ప్రగతి భవన్ ముందున్న ఇనుప కంచెను బద్దలు కొట్టినట్లు టిడిపి ప్రభుత్వం అటువైపు వెళ్లకుండా చేసిన అడ్డంకులను తొలగించింది. దీంతో ఇప్పుడు అంతా జగన్ ఇంటికి వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఒకప్పుడు అటు వైపు చూడాలంటే అనుమతి ఉండేది కాదు. పొరపాటున అక్కడికి వెళ్తే పోలీసులు లాఠీలు ఝులిపించి, తరిమేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అక్కడి పరిస్థితీ మారింది. సాధారణ ప్రజలూ అక్కడికి వెళ్లగలుగుతున్నారు. జగన్ ఇన్నాళ్లు అనుభవించిన రాజభోగాలను నలుగురితో పంచుకుంటున్నారు. కొందరు యువకులు రీల్స్ తీసి మరీ.. 'హాయ్ ఫ్రెండ్ ఇదే జగనన్న ఇల్లు. భారీ ఇనుప కంచె లోపలే జగన్ క్యాంపు కార్యాలయం' అంటూ అక్కడున్న సౌకర్యాలను వివరిస్తూ విస్తుపోతున్నారు. మరికొందరు సెల్ఫీలు తీసుకుంటున్నారు. మొత్తానికి స్వేచ్ఛ దొరికిన పక్షిలా ప్రజలు ఆ ప్రాంతంలో కలియదిరుగుతున్నారు. అక్కడున్న రోడ్లు, మొక్కలు చూసి ఆశ్చర్యపోతున్నారు. రాష్ట్రం అంతా గుంతల రోడ్లు ఉంటే ఇక్కడ మాత్రం నునుపుగా ఉన్నాయని చెప్పుకొంటున్నారు. ఇటీవల ఈ మార్గంలోకి ప్రజలను అనుమతిస్తూ బారికేడ్లు తొలగించడంతో ఔత్సాహికులు తరలివస్తున్నారు. ఐదేళ్లలో ఎంతో మారిపోయిందని, మొక్కలు ఉండాల్సిన చోట గతంలో పేదల గుడిసెలు ఉండేవని గుర్తు చేసుకుంటున్నారు. ఇక్కడి వీధి దీపాలూ ప్రత్యేకమైనవే. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఆ ఇంటికి ఏర్పాటు చేసుకున్న ప్రహరీ మరో ఎత్తు. సిమెంటు గోడపై 30 అడుగుల ఎత్తున ఇనుప ప్రహరీని ఏర్పాటు చేశారు. నిర్బంధం నుంచి విముక్తి అయిన ఆ ప్రాంతం ఇప్పుడు సెల్ఫీలు, రీల్స్, వీడియోలతో టూరిస్ట్ స్పాట్ అయ్యింది.

# నిజాయితీగా ఉండాలి

హైదరాబాద్,మాయచేసి మభ్యపెట్టి తాయిలాలు ఇచ్చినోట్లు పంచి మందు పోసి ఓటర్లను ఆకట్టు'కొనే' రోజులు పోయాయ్! ప్రజలు విజ్ఞులు అన్నీ ఆలోచిస్తున్నారు%ొ% ఏది మంచి నిర్ణయమో గమనిస్తున్నారు నాయకులు, ప్రజాప్రతినిధులకంటే ప్రజల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి భవిష్యత్ ఎలా ఉండాలనేది ఓ ఆలోచనతో ముందుకెళ్తున్నారుప్రజల ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా నాయకులు, ప్రజాప్రతినిధులు పనులు చేస్తూ, సేవలందిస్తేనే ఆదరిస్తారు%ొ% ఎన్నికల్లో విజయం సాధించాం ఇంకేమని ఇవన్నీ పక్కనబెట్టి లేదా ఎంజాయ్ చేసినా గత ఐదేళ్లుగా తమకేం లాభించింది. జీవన ప్రమాణాలు ఏ మేరకు పెరిగాయి అనే నేడు ఓటరు ఆలోచిస్తున్నాడు. ఒక వైపు సంక్షేమ కబుర్లు చెప్పి మరో వైపు జేబుకు చిల్లుపెట్టే ఆలోచనలకు చెక్ పెట్టేస్తున్నారు. నవతరం నేతలు నేర్చుకోవాల్సింది. భవిష్యత్ తరాలకు కావాల్సింది ఎలా సేవలు అందించడవో చెప్పగలగడం చేసి చూపించడం. ఎన్నికల్లో ప్రజా తీర్పు ఎవరూ ఊహించలేనంత భిన్నంగా ఉంటోంది. ఇటీవల జరిగిన అసెంబ్లి, లోక్‌సభ ఎన్నికల్లో ఈ విషయం స్పష్టంగా వెల్లడైంది. రాష్ట్రాభి వృద్ధి, దేశాభివృద్ధి కోసం ఎంతో చేశాం%ొ% సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి అమలు చేశాం గెలుపు మాదే అనే ధీమా ఉన్న మహామహ పార్టీలు, నేతలు మట్టికరిచారు. ప్రభు త్వాలు కూలిపోయాయి. ఈ ఫలి తాల తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రజలు కోరుకుంటున్నది అభివృద్ధి, సంక్షేమం ఒక్కటే కాదని తెలుస్తోంది. జనం వేరు, ప్రజాప్రతినిధులు వేరు కాదు. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ మంచీచెడులు చూడాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలి. ఎక్కడ జరుగుతున్నా అడ్డుకట్ట వేయాలి. సహజవనరులను సొంత ఆస్తులుగా భావిస్తూ పరిరక్షించాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలి. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలి అధికార దర్పం ప్రదర్శించ రాదు. మితిమీరిన అధికార దుర్వినియోగం కొంప ముంచేస్తు ంది. వ్యవస్థలను ధ్వంసం చేయడం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరించకపోవడం, న్యాయ, చట్టపరమైన అంశాల్లోనూ తలదూర్చి తమకిష్టమొచ్చినట్లు వ్యవహరించడం ఇంటికి దారి వేసుకోవడమేనని గుర్తుంచుకోవాలి. అధికారంలో ఉన్నాం కదా%ొ% తామేం చేసినా చెల్లుబాటు అవుతుందనే అహంభావంతో వ్యవహరిస్తే పుట్టగతులు ఉండవు. ఇందులో ఏ ఒక్కటి అలక్ష్యం చేసినా జనం జీర్ణించుకోవడం లేదు%ొ% అవినీతిపరుల భరతం పడుతున్నారు. అక్రమార్కులకు గుణపాఠం చెబుతున్నారు. అలాగే ఓ పార్టీ తరఫున గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించినా%ొ% చిత్తుచిత్తుగా ఓడిస్తున్నారు. సహజ వనరులను దోచుకున్నోళ్లను పాతరేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే సంక్షేమ పథకాలు అమలు చేసినా కొందరు ఓడిపోతున్నారెందుకని ఆరా తీస్తే%ొ% ఆశ్చర్యకర అంశాలు వెలుగుచూస్తున్నాయి. ప్రజల మధ్యనే ఉన్నా అవినీతి, అక్రమాలకు పాల్పడటం, తస్మదీయులకే లబ్ధి చేకూర్చడం, అర్హులకు అందకుండా చేయడం, నిజాయతీగా వ్యవహరిం చకపోవడం లాంటి లోపాలను ప్రజలు చాలా సునిశితంగా పరిశీలించి ఎన్నికల్లో తమ ఓటు హక్కు ద్వారా తీర్పు ఇస్తున్నారు. ఇదేగాక నాయకుడి నడవడికను కూడా జనం పరిగణనలోకి తీసుకుంటున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వాళ్లనూ జనం పక్కన పెట్టేస్తున్నారు. తామంతా చేస్తున్నాం%ొ% ఇంకేమంటూ ఏసీ రూ ముల్లో గడుపుతున్న వారిని ఓట్లతో ఇంటికే పరిమితం చేస్తున్నారు,ఇప్పటికైనా ఓడిన పార్టీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఆత్మ విమర్శ చేసు కోవాలి. తమ ఓట మికి కారణాలేమిటో గుర్తించాలి. ప్రజ లకు పార్టీకి మధ్య బంధమెందుకు తెగిపోయిందో గ్రహించాలి.

# కన్నకొడుకే కాలయముడని నిర్ధారణ

హైదరాబాద్,కన్నకొడుకే తండ్రి పాలిట కాలయముడయ్యాడు. ఆస్తికోసం తండ్రిని ముట్టు పెట్టాడు. చేతికి మట్టి అంటకుండా సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సంచలనం సృష్టించిన హత్యకేసు చిక్కుముడిని పోలీసులు ఛేదించారు. రియల్టర్ కమ్మరి కృష్ణను అతడి కుమారుడే హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారించి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడు మొదటి భార్య కుమారుడని పోలీసులు తెలిపారు. ఆస్తి మొత్తం మూడో భార్యకు రాసిస్తున్నాడనే కక్షతో ఈ దారుణానికి ఒడిగట్టాడని పేర్కొన్నారు. రూ.25 లక్షల సుపారీ ఇచ్చి ముగ్గురితో హత్య చేయించినట్లు వివరించారు. నిందితుల నుంచి 3 కత్తులు, 2 కార్లు, ఓ బైక్ స్వాధీనం చేసుకున్నామని శంషాబాద్ డీసీపీ రాజేశ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కృష్ణ మొదటి భార్య, ఆమె పిల్లలను పట్టించుకోకుండా రెండో వివాహం చేసుకోగా ఆమె మృతి చెందిన తర్వాత మూడో వివాహం చేసుకున్నాడు. మూడో భార్య పావనికి 16 నెలలు కుమార్తె ఉంది. ఆమె పేరిట దాదాపు రూ.16 కోట్ల విలువచేసే ఆస్తిని కేకే రిజిస్ట్రేషన్ చేశారు. తన తండ్రిని ఇలాగే వదిలేస్తే ఆస్తి మొత్తం పావనికే రాసి ఇస్తాడని ఉద్దేశంతో ఎలాగైనా కృష్ణను చంపాలని అతని కుమారుడు పథకం వేశాడు. కృష్ణ వద్ద పని చేసే అంగరక్షకుడు బాబా శివానంద్ అలియాస్ బాబాకు 25 లక్షలు, ఒక ఇల్లు ఇస్తానని ఆశ చూపాడు. ఇందుకు అంగీకరించిన బాబా శివానంద్ రూ.2లక్షలు అడ్వాన్స్ తీసుకొని ఈ నెల 10వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు బాబా, జీలకర్ర గణేలిష్ ఆలియాస్ లడ్డు, మైనర్ బాలుడితో కలిసి కమ్మదనంలోని కేకే ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. జీలకర్ర గణేలిష్, మైనర్ బాలుడు ఇద్దరు కలిసి కమ్మరి కృష్ణ చేతులు వెనక్కి పట్టుకోగా... బాబా తనతో పాటు తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి, పొట్టలో పొడిచి పరారయ్యారు. అతని అరుపులు విని పైఅంతస్తులో ఉన్న భార్యవచ్చి కృష్ణను శంషాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ హత్యపై మృతుడు కమ్మరి కృష్ణ మూడో భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి రెండు కార్లు, ఒక ద్వి చక్ర వాహనం, మూడు కత్తులు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ రాజేష్ తెలిపారు. మృతుడు కృష్ణకు రూ.వంద కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ఇతని మొదటి భార్యకు ఇద్దరు కుమారులున్నారు. మూడో భార్య సంతానం మొదటి పుట్టినరోజు వేడుకలు 4 నెలల క్రితం నగరంలో చేశారు.

# విపక్షాలు కలుస్తాయా..?

అమరావతి,రాజకీయాలు ఎపుడూ ఒకేలా ఉండవు. పరిస్థితులు పరిణామాలు వాటి రూపురేఖలను మారుస్తూ ఉంటాయి. ఇదిలా ఉంటే వైసీపీ పుట్టాక ఒంటరిగానే ముందుకు సాగుతూ వచ్చింది. 2011 నుంచి ప్రతీ ఎన్నికలోనూ సింగిల్ గానే ఫైట్ ఇస్తూ వచ్చింది. అందులోనే విజయాలు అందుకుంది.అయితే ఈ సోలో పోరాటం 2024లో దారుణంగా బెడిసికొట్టింది. కేవలం 11 సీట్లకు వైసీపీ పడిపోయింది. అలా కాకుండా వైసీపీ వామపక్షాలతో పొత్తు పెట్టుకుని ఉంటే గెలుపు దక్కకపోయినా సులువుగా ఒక నలభై సీట్లు అయినా దక్కేవి అన్న చర్చ ఉంది. ఎందుకంటే వైసీపీ నలభై శాతం ఓట్లు వచ్చినా ఆ స్థాయిలో సీట్లు రాలేదు అంటే చాలా నియోజకవర్గాలలో ఓట్లు చీలిపోవడం వల్ల అని అంటున్నారు.ఇదిలా ఉంటే వైసీపీ దారుణమైన పరాజయానికి గురి అయి నెలన్నర రోజులు కావస్తోంది. ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. కూటమి ముందు అనేక సవాళ్ళు ఉన్నాయి. సమయం చూస్తే కేవలం అయిదేళ్ళే. జగన్ చెప్పిన పరిభాషలో చెప్పుకోవాలంటే కళ్ళు మూసుకుంటే ఇట్టే గిర్రున తిరిగిపోతాయి. ఒక వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం ఇంకో వైపు భారీ ప్రాజెక్టులు ఇవన్నీ ఈ అయిదేళ్ళ కాలంలో చేయడం అంటే కత్తి మీద సామే. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తే కొంత అస్థిరంగానే ఉంది.దాంతో పాటు కేంద్ర ప్రభుత్వ సమస్యలు దానికి ఉన్నాయి. అనుకున్నంతగా కేంద్రం నుంచి ఆర్థిక సాయం దక్కకపోతే ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అడుగు కూడా ముందుకు వేయలేదు. అదే సమయంలో కొన్ని ఇష్యూస్ లో బీజేపీ మొండి పట్టు టీడీపీకి గుదిబండగా మారినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. ఉదాహరణకు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ప్రైవేటీకరణకు మొగ్గు చూపుస్తుందని అంటున్నారు.మేము వ్యాపారాలు చేయమని కేంద్ర ప్రభుత్వ పెద్దలే అంత ఓపెన్ గా చెప్పాక ఇంక ఆలోచించాల్సింది ఏమి ఉంటుంది అని అంటున్నారు. స్టీల్ ప్లాంట్ తో పాటు ఒక లిస్ట్ లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలలో కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులు ఉప సంహరించుకోవాలని చూస్తోంది. దాంతో ఆటోమేటిక్ గా అవి ప్రైవేట్ వైపే ఉంటాయని అంటున్నారు.ఈ విషయంలో కనుక ఏపీలో కూటమి పెద్దలు సాధించుకోకపోతే ఏపీలో పెను రాజకీయ గండం పొంచి ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తా కథనం మీద టీడీపీ నేతలు గుస్సా అయి ఆ పత్రిక ఆఫీస్ బోర్డుని దగ్ధం చేశారు. దీని మీద కామ్రేడ్ ఖండించాయి. వైసీపీ కాంగ్రెస్ కూడా ఖండించింది.ఇక్కడ ఈ మూడు పార్టీలూ కలిశాయి అంటే అది స్టీల్ ప్లాంట్ ఇష్యూతోనే అని చెప్పాల్సి ఉంటుంది. ఈ ఇష్యూలో కనుక కేంద్రం ప్రైవేట్ వైపు మొగ్గితే అదే ఈ పార్టీల మధ్య దోస్తీకి కూటమి మీద కుస్తీకి కారణం అవుతుంది అని అంటున్నారు.అదే విధంగా మరో ఇష్యూ ఉంది. ఇది కూడా కీలకమైనదే. అదేంటి అంటే ప్రత్యేక హోదా ఇష్యూ. ఈ ఇష్యూతో వైసీపీ ఉంది. కామ్రేడ్స్ కాంగ్రెస్ కూడా ఉన్నాయి. బీజేపీ నుంచి తగిన హామీని పొంది ప్రత్యేక హోదాను తీసుకుని రావాలని అపుడే ఈ మూడు పార్టీలు డిమాండ్ చేశాయి. రానున్న రోజులలో కనుక ఈ దిశగా ప్రయత్నాలు సాగకపోయినా కేంద్రం తీరు వేరుగా ఉన్నా అది కూడా ఏపీలో విపక్షాల మధ్య రాజకీయ ఏకీకరణకు కారణం కావచ్చు అని అంటున్నారు.ఆలా కొత్త దోస్తీ కనుక బలపడితే అది కూటమికి పెను సవాల్ కావడమే కాదు వైసీపీకి కొండంత బలంగా మారే పరిణామమూ ఉండొచ్చు అని అంటున్నారు. సో కేంద్రంలోని బీజేపీ ఏపీ పట్ల ఎలా వ్యవహరిస్తుంది, ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ జనసేన కేంద్రం నుంచి ఏ మేరకు పరిష్కారాలు కనుగొంటారు అన్న దాని మీదనే ఏపీ ఫ్యూచర్ పాలిటిక్స్ ఆధారపడి ఉన్నాయని అంటున్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు

హైదరాబాద్,రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలో పాఠశాలల్‌ఓ చిన్నారులు డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి దూరం చేయడానికి ప్రహరీ క్లబ్ లు ఏర్పాటుచేయనున్నారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ అధ్యక్షుడిగా హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్ ఉంటాడు. వైస్ ప్రెసిడెంట్ గా సీనియర్ టీచర్ లేదా ఫ్రెండ్లీ టీచర్ ఉంటారు. 6 నుంచి పదో తరగతి వరకు ప్రతి క్లాసు లో ఇద్దరు విద్యార్థులు స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీస్.. పేరెంట్స్ నుంచి ఒకరు ప్రహరీ క్లబ్ లో సభ్యులుగా ఉంటారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు.. ఇతర రకాల వస్తువులు చేరకుండా నిరోధించడానికి ఈ క్లబ్ లు ఏర్పాటు చేయనుంది.

# ఇందిరా గాంధీ వారసురాలు ప్రియాంకేనా?

న్యూఢిల్లీ,కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీకి క్రమంగా ప్రాధాన్యం పెరుగుతోంది. పార్టీ నాయకులంతా ఆమె నివాసానికే బారులు తీరుతున్నారు. మున్ముందు ఆమే ఇందిరా గాంధీ వారసురాలిగా మారే అవకాశం ఉందని కూడా పార్టీలో సంకేతాలు వినిపిస్తున్నాయి. వాయనాడ్‌లో ఆమె గెలిచిన మరుక్షణం నుంచి కాంగ్రెస్ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకోబోతున్నట్లు సీనియర్ నాయకులు సైతం అభిప్రాయపడుతున్నారు. కేరళలోని వాయనాడ్ స్థానం నుంచి లోక్ సభకు పోటీ చేయాలని ప్రియాంక గాంధీ నిర్ణయించుకోవడం ఊహించిన పరిణామమే. ఆమె గెలవడం వల్ల అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు ఆమె కుటుంబానికి ఎంతో ప్రయోజనం ఒనగూడబోతోందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.అయితే, ఆమె ఏం ఆలోచిస్తున్నారన్నది కూడా ఇక్కడ పరిశీలించాల్సిన విషయం. ఆమె మాటల్లోనే చెప్పాలంటే ఆమె తరచూ, “మా అన్నయ్యకి సహాయం చేయడానికి నేనెప్పుడూ రెడీగానే ఉంటాను. ఆయన ఏం అడిగితే అది సహాయం చేస్తాను” అంటుండడాన్ని బట్టి కేవలం తన కుటుంబానికి మాత్రమే ఉపయోగపడతారని అనుకోలేం. ఆమె రాజకీయాలన్నీ సోదరుడు రాహుల్ గాంధీ చుట్టూనే తిరుగుతుంటాయి. ఆమె ఎక్కడ ప్రసంగాలు చేసినా, ఎక్కడ ప్రకటనలు చేసినా రాహుల్ గాంధీని తన ‘నాయ కుడు’గానే సంభోదిస్తుంటారు. ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించడం వల్ల ఆమె ఆయనను ఈ విధంగా సంభోధిస్తుండ వచ్చు కానీ, ఆమెకు రాహుల్ గాంధీ రాజకీయ చాతుర్యం మీద అపారమైన నమ్మకం ఉందనడంలో ఏమాత్రం సందేహం లేదు.గత ఎన్నికల్లో వాయనాడ్ రాయబరేలీ లోక్ సభ స్థానాల నుంచి విజయం సాధించిన రాహుల్ గాంధీ ఏ స్థానాన్ని వదిలేయాలా, ఏ స్థానాన్ని ఉంచుకోవాలా అనే సందిగ్ధంలో పడినప్పుడు, గత జూన్ 17న ప్రియాంక గాంధీ కల్పించుకుని ఈ సందిగ్ధావస్థ నుంచి రాహుల్ ను బయటపడేశారు. రాహుల్ రాయబరేలీని అట్టిపెట్టుకుని, వాయనాడ్ లోక్ సభ స్థానానికి రాజీనామా చేయాలని, తాను వాయనాడ్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని సూచించారు. ఈ ప్రతిపాదనకు సహజంగానే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా తన ఆమోదం తెలియజేశారు. 1991-96 సంవత్సరాల మధ్య మాత్రమే నెహ్రూ కుటుంబం నుంచి ఒక్కరు కూడా లోక్ సభకు ఎన్నిక కాలేకపోయారు. 1991మేలో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. ఆ కుటుంబానికి చెందిన మేనకా గాంధీ ఫిలిభిత్ నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.ఇది ఇలా ఉండగా, 2009 ఏప్రిల్‌లో ప్రియాంక గాంధీ ఒక ఇంటర్వ్యూ ఇస్తూ, ‘నిజం చెప్పాలంటే, నేను రాజకీయాలకు సరిపోతానా అనిపిస్తుంది. నాకు రాజకీయాల్లో ప్రవేశించడం ఏమాత్రం ఇష్టం లేదు. రాజకీయాల్లో కొన్ని విషయాలు నాకు నచ్చవు. కుటుంబ జీవితం గడపడమే నాకిష్టం’ అని అన్నారు. అయితే, 2019లో ఆమె కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరిపోవడమే కాకుండా, క్రియాశీల రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడం కూడా ప్రారంభించారు. కుటుంబమంతా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమనేది నెహ్రూ కుటుంబానికి కొత్తేమీ కాదు. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1959లో ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేశారు. తన కుమార్తెను తన తర్వాత ప్రధానమంత్రిని చేయడానికే నెహ్రూ ఆమెను కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో కూర్చోబెట్టారని కాంగ్రెస్ సీనియర్ నాయకులకు సైతం అర్థమైపోయింది.



కొద్దిపాటి శిక్షణ అవసరం

అయితే, కాలక్రమంలో ఇందిరా గాంధీని తన ప్రతిభను నిరూపించుకున్నారు. పార్టీ అధ్యక్షురాలిగా ఆమె కేరళ సంక్షోభాన్ని పరిష్కరించడంతో పాటు, భాష, ప్రాంతీయ సమస్యలతో అట్టుడుకుతున్న మహారాష్ట్ర, గుజరాత్ లను వేర్వేరు రాష్ట్రాలుగా విభజించగలిగారు. 1960లో ఆమె పదవీ కాలం ముగిసినప్పుడు, ఆమె పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగాలంటూ పార్టీ పెద్దలు ఒత్తిడి తీసుకువచ్చారు కానీ, ఆమె నిర్ద్వంద్వంగా, నిర్మొహమాటంగా తిరస్కరించారు. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో సంజయ్ గాంధీ కొద్ది కాలం పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. అయితే, ఆయన ఏ పదవీ నిర్వహించనప్పుడు మాత్రం పార్టీ వ్యవహారాల్లోనూ, పాలనా వ్యవహారాల్లోనూ ఎక్కువగా కల్పించుకునేవారు. ఆయనను పార్టీ అధ్యక్షుడిని చేయాలని కొందరు నాయకులు పట్టుబట్టారు కానీ ఇందిరా గాంధీ గానీ, సంజయ్ గాంధీ గానీ అందుకు అంగీకరించలేదు.అయితే, ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉండగానే రాజీవ్ గాంధీ 1983లో పార్టీకి ప్రధాన కార్యదర్శి అయ్యా రు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు కూడా కలిసే పార్టీ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఇక 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఏ అధికారంలో ఉన్నప్పటికీ, రాహుల్ గాంధీ రాజకీయంగా ఎదగడం సాధ్యం కాలేదు. బాధ్యతలు స్వీకరించ డం ఇష్టం లేకపోవడం, పదవులేవీ స్వీకరించకపోవడం, రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడం, పార్టీ విషయాల్లో సీరియస్‌గా ఉండకపోవడం వంటి కారణాల వల్ల రాహుల్ గాంధీని పార్టీలో ఎవరూ సరిగ్గా పట్టించుకోకపోవడం జరి గింది. అయితే, 2014లో పార్టీ ఓటమి తర్వాత ఆయనలో రాజ కీయాల పట్ల ఆసక్తి ప్రారంభమైంది. బీజేపీని ఓడిం చాలన్న ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో క్రియా శీల పాత్ర పోషించడం ప్రారంభించిన తర్వాత ఆయన పట్ల పార్టీలో నమ్మకం, ఆసక్తి ఏర్పడడం జరిగింది. చివరికి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సంఖ్యాబలాన్ని పెంచుకో వడంతో ఆయనకు ప్రతిపక్ష నాయకుడి పదవి లభించింది.

సరికొత్త నాయకురాలు

ఇటీవలి వరకూ ప్రియాంక గాంధీలో ఆ మాత్రం ఆసక్తి కూడా కనిపించలేదు. ప్రధాని నరేంద్ర మోదీ మీద దాడి చేసినప్పుడల్లా రాహుల్ గాంధీకి ప్రియాంక సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు. పార్లమెంటులో పార్టీ బలం 102కు చేరే సరికి, ప్రియాంక గాంధీలో కూడా పార్టీలో క్రియాశీల పాత్ర పోషించాలన్న కోరిక కలిగినట్టు కనిపిస్తోంది. ప్రియాంక మీద రాహుల్ గాంధీకి కూడా ఎంతో నమ్మకం. పార్టీలో అహ్మద్ పటేల్ లేని లోటు ప్రి యాంక తీరుస్తున్నారని ఆయన భావిస్తున్నారు. ఆయన ఉద్దేశంలో ప్రియాంక ఓ వ్యూహకర్త. ఎటువంటి సంక్షోభాన్నయినా చక్కబెట్టగల నేర్పరి. పార్టీలో ఏకాభిప్రాయ సాధనలో ఆమెను మించినవారు లేరు. త్వరలో జరగ బోయే మహారాష్ట్ర, జార?ండ్ జమ్మూ కాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికలకు వ్యూహాలను రూపొందించే బాధ్యతను కూడా ఆయన ఆమెకే అప్పగించారు. అంతేకాదు, పార్టీలో అందరి సాధక బాధకాలను ఓర్పుగా వినగలిగిన వ్యక్తి ప్రియాంకే. పార్టీలో రాహుల్ గాంధీతో సహా ప్రతివారూ ఆమెను ఒక టీమ్ లీడర్‌గా పరిగణించడం జరుగుతోంది.వాయనాడ్ ఉప ఎన్నికల్లో పోటీ చేయబోతున్న ప్రియాంక గాంధీ ఇక్కడ గెలిచే అవకాశమే ఎక్కువగా ఉంది. రాహుల్ గాంధీ రెండుసార్లు ఇక్కడి నుంచి పోటీ చేసి గెలవడంతో పాటు, ఇక్కడి ప్రజలకు బాగా చేరువయ్యారు. ఇక్కడి బీజేపీ వ్యతిరేక వర్గాలకు ఆయన సరైన ఆలంబన అయ్యారు. నెహ్రూ కుటుంబం పట్ల, కాంగ్రెస్ పార్టీ పట్ల ఇక్కడి ప్రజల్లో అచంచలమైన విశ్వాసం ఏర్పడింది. అంతకు మించి వారిలోని బీజేపీ వ్యతిరేకతకు సరైన దిక్సూచి వారికి రాహుల్ గాంధీలో కనిపించింది. బహుశా ప్రియాంక గాంధీకి కూడా ఇది బాగానే ఉపయోగపడవచ్చు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ 77 ఏళ్ల కాలంలో సుమారు 59 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. అందులోనూ ఎక్కువగా నెహ్రూ కుటుంబమే అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తల ఉద్దేశంలో నెహ్రూ కుటుంబ వారసు లంతా తిరుగులేని నాయకులు. ఎన్నికల్లో గెలవాలన్నా, అధికారం చేపట్టాలన్నా వారి వల్లే సాధ్యం అవుతుంది. నెహ్రూ నుంచి రాహుల్ వరకూ ఆ కుటుంబానికి చెందిన వారెవరూ విఫలం కాలేదు. పార్టీ నుంచి నిష్క్రమించడమూ జరగలేదు. పార్టీలోకి రాకపోవడం, పార్టీలో పదవులు చేపట్టకపోవడం, పార్టీలో క్రియాశీల పాత్ర పోషించక పోవడం, అధికారం పట్ల విముఖత ప్రదర్శించడం వంటివన్నీ పార్టీని బలోపేతం చేయడానికే పనికి వస్తాయని, మధ్య మధ్య ఇటువంటి వ్యూహాలను అనుసరించక తప్ప దని వారికి గట్టి నమ్మకం. పార్టీ నాయకులకు నెహ్రూ కుటుంబం తప్ప మరేమీ పట్టదు. నెహ్రూ కుటుంబాన్ని మించి మరేమీ కనిపించదు. ఇప్పుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా దీన్ని ఉపయోగించుకునే పనిలో నిమగ్నం అయ్యారు.

# తెరుచుకున్న రత్న భాండాగారం



ఒడిశా :ఒడిశా లోని పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరుచుకుంది. ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు భాండాగారం రహస్య గదిని తెరిచినట్టు ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. రత్న బండాగారంపై ఒడిశా ప్రభుత్వం నియమించిన కమిటీ చైర్మన్ జస్టిస్ బిశ్వనాథ్ రథ్, కమిటీ సభ్యుడు సీబీఐకే మహంతి, ఆలయ పాలనాధికారి అరవింద పాడి, పూరీ జిల్లా కలెక్టర్ సిద్దార్థ శంకర్‌స్వైన్, పురావస్తుశాఖ ఇంజినీర్ ఎన్‌సీ పాల్, పూరీ రాజప్రతినిధితోపాటు ఐదుగురు ఆలయ సేవా సంస్థల్లో మొత్తం 11 మంది మాత్రమే లోపలికి వెళ్లారు. లోపల విష సర్పాలు ఉంటాయన్న అనుమానాల నేపథ్యంలో పూరీ రత్నభాండాగారంపై దేశ వ్యాప్తంగా ఆసక్తి ఉంది.భాండాగారం తెరవడానికి ముందు ఉదయం శ్రీక్షేత్రంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గుండిచా మందిరానికి వెళ్లి జగన్నాథుడి అనుమతి తీసుకున్నాక, లోకనాథ ఆలయంలో పూజలు చేశారు. అక్కడ ఆజ్ఞమాల (పూలమాల) తీసుకుని శ్రీచక్రం (ఖజానా గది) వద్దకు చేరుకున్నారు. అంతకు ముందు శ్రీ చక్రానికి రక్షగా ఉన్న విమలాదేవి, మహాలక్ష్మి సన్నిధిలో పూజలు జరిగాయి. ఆ తల్లుల అనుమతితో రత్న భాండాగారం తెరిచారు. గదిలో సర్పాలు ఉన్నాయనే అనుమానంతో ముందు జాగ్రత్తగా స్నేక్ హెల్ప్‌లైన్, 40 మందితో కూడిన ఓడీఆర్ఏఎఫ్ బృందాలను వెలుపల సిద్ధంగా ఉంచారు. అవసరమైతే వీరిని లోపలికి తీసుకెళ్లారు.

46 ఏళ్ల క్రితం తెరిచారు.

రత్న భాండాగారాన్ని చివరిసారిగా 46 ఏళ్ల క్రితం 1978లో తెరిచారు. సంపద ఉన్న పెట్టెలు జీర్ణావస్థలో ఉండేలా మార్చేందుకు వీలుగా 15 చెక్క పెట్టెలను అధికారులు సిద్ధం చేశారు. వాటిలో ఆరింటిని ఆ గది వద్దకు ఆదివారం ఉదయం. శ్రీక్షేత్రంలో జగన్నాథునికి నిత్యం 119 మాలిక సేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు చేపడతారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సేవలకు అంతరాయం కలగకుండా భాండాగారం తెరిచేందుకు అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేశారు.

ఆభరణాల లెక్కింపు ప్రక్రియ డిజిటలైజేషన్

ఈసారి లెక్కింపు తరువాతే జగన్నాథుని ఆభరణాల విలువపై అంచనాకు వచ్చే అవకాశం ఉంది. రత్న భాండాగారం లోని సంపదను మరో చోటికి తరలించి పటిష్ట భద్రత మధ్య లెక్కించే వీలుంది. ఆభరణాల లెక్కింపు వంటి ప్రక్రియనంతా ఒడిశా ప్రభుత్వం డిజిటలైజేషన్ చేయనుంది. ప్రస్తుతం పూరీలో రథయాత్ర జరుగుతోంది. 19 వరకు జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపల ఉంటారు. ఈ నేపథ్యంలో చేపట్టనున్న లెక్కింపునకు ఎన్ని రోజులు పడుతుంది ? అనేది అధికారులు చెప్పలేక పోతున్నారు. భాండాగారం మరమ్మతులు, లెక్కింపు ఒకేసారి జరగనుందా ? అనే వివరాలపై స్పష్టత రాలేదు.

ఆభరణాలు ఐదు పెట్టెల్లో రహస్యంగా...

పూరీ జగన్నాథుని ఆభరణాలను ఐదు పెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రపరిచారు. పూర్వం లేదా ఐదేళ్లకోసారి ఈ గది తలుపులు తెరిచి సంపదను లెక్కించేవారు . చివరి సారిగా 1978లో లెక్కించగా, 70 రోజులు పట్టింది. అప్పట్లో కొన్నింటిని వదిలేయడంతో లెక్కలపై సందేహాలున్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీం కోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదులు జీర్ణావస్థకు చేరి, వర్షపు నీరు లీకై గోడలు బీటలు వారుతున్నందున మరమ్మతులు చేయాలని కోర్టులు 2018 లోనే పురావస్తుశాఖను ఆదేశించింది. 2019 ఏప్రిల్ 6 న నాటి నవీన్ పట్నాయక్ ప్రభుత్వం నియమించిన 13 మందితో కూడిన అధ్యయన సంఘం తలుపులు తెరవడానికి వెళ్లగా, రహస్య గది తాళపు చెవి కనిపించలేదు.దీనితో సభ్యులు

# ప్రజల కోసం జగన్ ఆరాటం

అమరావతి, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాఓస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజా దర్బార్‌లతో ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు.ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేశారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటామన్న భరోసాను కల్పించారు. ఆ తర్వాత పులివెందులలోనూ జగన్ పర్యటించారు. ఈ క్రమంలోనే టిడిపి నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడిన కార్యకర్తలను జగన్ పరామర్శించారు. అనంతరం పులివెందులలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఇదే క్రమంలో ఈ నెల 15 నుంచి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం లో ప్రజా దర్బార్ నిర్వహించేందుకు జగన్ సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం పార్టీ నాయకులకు జోరుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతున్నారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. దీనికి ప్రజాదర్బార్ అని పేరును పెట్టబోతున్నట్లు చెబుతున్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడటంతోపాటు వారి నుంచి వినతులను స్వీకరించనున్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నుంచి తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి నుంచి కూడా ఈ సందర్భంగా వినతులను ఆయన స్వీకరించనున్నారు. వారికి పార్టీ పరంగా అవసరమైన సహకారాన్ని అందించనున్నారు. న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా ప్రజాదర్బార్ లో జగన్ హామీ ఇవ్వనున్నారు. ఈ ప్రజా దర్బార్ కు కొంత సమయాన్ని జగన్మోహన్ రెడ్డి కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం పార్టీ కీలక నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా దర్బార్ నిర్వహణకు సంబంధించిన ఎంత సమయం కేటాయించాలి, ప్రతిరోజు ఎంత మందికి అవకాశం కల్పించాలని అనే దానిపై పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా జగన్ ను కలిసేందుకు వస్తున్న నేతలకు ఆయన దర్శన భాగ్యం కలగడం లేదన్న ఆవేదన ఆ పార్టీ నేతల్లో వ్యక్తం అవుతోంది. సీఎంగా ఉన్నప్పుడు ఎలాగో కలిసే అవకాశం కల్పించలేదని, ఇప్పుడు కలిసేందుకు వస్తున్న వెళ్లనీయడం లేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ రకంగా ప్రజలకు మళ్లీ దగ్గర కావడంమినహా మరోమార్గం లేదని గుర్తించినట్లు ఉంది.

# బయటికొస్తుందా ?

హైదరాబాద్,115 రోజులైంది. లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టై. బెయిల్ పిటిషన్లు, కస్టడీ పిటిషన్లు.. విక్టరీ సింబల్స్, మీడియాకు లేఖలు.. ఇలా జరిగిపోతూనే ఉన్నాయి. కవిత తీహార్, రౌజ్ అవెన్యూ కోర్టు మధ్య చక్కర్లు కొడుతూనే ఉన్నారు. ఓ వైపు కూతురి టెన్షన్.. మరోవైపు తండ్రి మనోవేదన. అధికారం కోల్పోయినా.. కొత్త ప్రభుత్వాలు ఫామ్ అయినా కూతురు మాత్రం జైలు నుంచి రాలేదు. అసలు కవిత బయటకొస్తుందా..? లేదా..? నాలుగు రోజులుగా కేటీఆర్, హరీష్‌రావు ఢిల్లీలో ఏం చేస్తున్నారు..?కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాం కేసులో అరెస్టై 115 రోజులైంది. ఇప్పటి వరకు భర్త అనిల్ కుమార్, అన్న కేటీఆర్, హరీష్ రావు సహా అనేకమంది కుటుంబ సభ్యులు.. కవితను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్కసారి కూడా వెళ్లలేదు.. కానీ కూతురు కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆమె జైల్లో ఉండి వంద రోజులు దాటి 15 రోజులైంది. దీంతో జైల్లో మగ్గిపోవాల్సి రావడంతో కవిత ఉక్కిరిబిక్కిరవుతున్నట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల తీరుపైనా ఆమె ఆగ్రహంతో ఉన్నారట. ఎవరూ తనను పట్టించుకోవడం లేదని కోపంతో ఉన్నారట. అంతేగా మరి.. మొన్నటి వరకు.. ఎన్నికలు, ఆ తర్వాత పరిణామాలతో ఇక్కడి బీఆర్ఎస్ హడావుడిగా ఉంది. కేటీఆర్ కవిత వంక చూసింది లేదు. తీరా అన్ని పనులు ఇక్కడ చక్కబెట్టుకొని ఢిల్లీ పయనమయ్యారు. ఓ రెండు, మూడు సార్లు కవితను చూశారు కేటీఆర్, హరీష్ రావు. ఇప్పుడిక కవిత బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.నిజానికి 115 రోజులుగా పైగా కవిత జైల్లో ఉన్నారు. ఇన్ని రోజులు జైలు జీవితం గడపడంతో కవిత ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్టు సమాచారం. అందుకే ఆమెను ఎంత తొందరగా వీలైతే.. అంత త్వరగా బయటికి తీసుకురావాలని చూస్తున్నారు. అందుకే లాయర్లతో మాట్లాడేందుకు ఢిల్లీ పయనమైనట్టు పైకి చెబుతున్నారు. కానీ లోలోపల కమలం నేతలతో బేరసరాలకు వస్తున్నట్లు సైతం టాక్ వినిపిస్తోంది. కానీ ఇన్నిసార్లు కోర్టు చుట్టూ తిరిగిన కవిత బయటకు రాలేదు. పైగా ఓ వైపు ఈడీ కవితకు బెయిల్ రాకుండా గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇటువైపు హరీష్ రావు, కేటీఆర్ ప్రయత్నాలు లాయర్ల కోసమే అంటే.. కేజ్రీవాల్ కే రాని బెయిల్ కవితకు కష్టమే అన్న వాదన వినిపిస్తోంది.సరే వీరిద్దరి ప్రయత్నాలు కాస్త పక్కకు పెడితే.. కూతురి కోసం తండ్రి వర్రీ అవుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇప్పటికిప్పుడు తెరపైకి వచ్చింది కాదు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పంచాయితీ. కానీ అప్పుడు, ఇప్పుడు .. అంటే సీఎంగా ఉన్నప్పుడూ.. మాజీగా మారాక కూడా దీనిపై కేసీఆర్ స్పందించలేదు. కానీ లోలోపల కూతురు కోసం టెన్షన్ పడుతూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో దాదాపు బహిరంగసభలు నిర్వహించారు కేసీఆర్. కానీ పల్లెత్తు మాట కూడా ఈ టాపిక్‌పై మాట్లాడలేదు. కనీసం బీజేపీ కక్ష పూరితంగా తన కూతురును కేసులో ఇరికించింది. అనే డైలాగ్ కూడా ఆయన నోటి నుంచి రాలేదు. నిజానికి ఈ అంశాన్ని తన పొలిటికల్ మైలేజ్‌కు వాడుకోవచ్చు.. కానీ అలా జరగలేదు. ఇప్పుడేమో ఏకంగా అరెస్ట్ చేసి జైల్లో వేసింది ఈడీ.. ఇప్పుడు కనీసం ఢిల్లీకి వెళ్లి పరామర్శించలేదు.అయితే దీనికి గల కారణాలు అనేకం కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ సర్కిల్స్‌లో అయితే ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. కవిత ఇలాంటి స్కామ్‌కు తెరలేపారన్న విషయం చాలా ఆలస్యంగా కేసీఆర్‌కు తెలిసిందన్న టాక్ వినిపిస్తోంది. సంతోష్‌రావు, కవిత డైరెక్షన్‌లోనే ఈ దందా కొనసాగినట్టు కథలు వినిపిస్తున్నాయి. అందుకే కేసీఆర్ కవితపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ఎన్నికల ముందు ప్రచారం జరిగింది. మన తెలుగువారు మాములుగానే మహిళలు వ్యాపారాలు చేయడాన్ని డైజెస్ట్ చేసుకోలేరు. అలాంటిది కవిత ఇలాంటి లిక్కర్ దందాలో దిగడాన్ని కేసీఆర్ అస్సలు ఊహించలేదని టాక్. మేము ఈ

# రాహుల్ కి రాహుకాలం పోయిందిగా !



న్యూఢిల్లీ,కాంగ్రెస్ అగ్ర నేత గాంధీల ఐదో తరం వారసుడు రాహుల్ గాంధీకి రాహు కాలం పోయింది అని అంటున్నారు. రాహుల్ గాంధీ 2004లో పొలిటికల్ గా ఎంట్రీ ఇచ్చారు. అంటే రెండు దశాబ్దాల క్రితం. అప్పటికి ఆయన వయసు 34 ఏళ్ళు. ఆయన బాబాయ్ సంజయ్ గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోయినా పాతికేళ్ళకే రాజకీయంగా చురుకుగా ఉంటూ వచ్చారు. ఆయన 33 ఏళ్ళలోపే అమేథీ నుంచి ఎంపీగా అయ్యారు. అదే వయసులో ఆయన మరణించారు. లేకపోతే ఆయనే ఇందిరాగాంధీకి సిసలైన వారసుడు అయి ఉండేవారు అని అంటారు.మరో వైపు చూస్తే సంజయ్ మరణించిన తరువాత్ రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన 1981లో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా చేరి ఆ వెంటనే అమేథీ ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీ అయ్యారు. రాజీవ్ గాంధీ ఎంపీ అయ్యేనాటికి వయసు 36 ఏళ్ళు. అయితే రాజీవ్ గాంధీ నలభయ్యేళ్ళకే దేశానికి ప్రధాని అయి సరికొత్త రికార్డుని క్రియేట్ చేశారు. ఆ రికార్డు ఎవరూ బద్ధలు కొట్టలేదు.దానికి రాహుల్ గాంధీకి అవకాశం ఉన్నా ఆయన ప్రధాని కాలేదు. ఎందుకంటే 34 ఏళ్లకే ఎంపీ అయిన రాహుల్ యూపీయే వన్ టూ లో కేవలం సాధారణ పార్లమెంట్ మెంబర్ గానే పనిచేశారు. ఆయన తలచుకుంటే 2009లో రెండవ టెర్మ్ లో ప్రధాని అయ్యేవారు. అలా 39 ఏళ్లకే ప్రధాని అయ్యే అవకాశాన్ని తోసిపుచ్చినందుకు రాహుల్ మరో రెండు దశాబ్దాలు నిరీక్షించాల్సి వస్తోంది.అదే విధంగా చూస్తే 2014లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ తరపున విపక్షంలో ఉన్నారు. 2019లో అధికారంలోకి వస్తామనుకున్నా రాలేకపోయారు 2024లో అయితే దాదాపుగా దగ్గరగా వచ్చేశారు. ఇపుడు చూస్తే తాజా ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి మొత్తం మోత మోగించింది.దాంతో దేశమంతా ఇండియా కూటమి గాలి వీస్తోంది. ఇక మీదట ఏ ఎన్నికలు జరిగినా పూర్తి ఆత్మ విశ్వాసంతో ఇండియా కూటమి ఎన్నికల్లో పాలు పంచుకోవడానికి ఆస్కారం ఏర్పడింది. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎంపిక అయ్యారు. కొత్త పార్లమెంట్ లో రాహుల్ గాంధీ చేసిన తొలి ప్రసంగానికి మంచి స్పందన లభించింది. ఈ నెల 22 నుంచి ప్రారంభం కాబోతున్న బడ్జెట్ సమావేశాలలో రాహుల్ గాంధీ రెట్టించిన ఉత్సాహంతో కనిపించనున్నారు అని అంటున్నారు. దేశంలో ప్రజల మూడ్ ఏంటో ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడించినందువల్ల రాహుల్ గాంధీ మోడీ సర్కార్ ని టార్గెట్ చేసుకుంటారు అని అంటున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలలో రాహుల్ ని తట్టుకోవడం అధికార ఎన్డీయే కూటమికి బహు కష్టమని అంటున్నారు. అదే విధంగా చూసెతే కనుక రానున్న కాలంలో అధికార పార్టీకి ఇబ్బందులు అన్ని వైపుల నుంచి తప్పవని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ విషయం తీసుకుంటే ఆయనకు రాజకీయంగా ఇప్పటి దాకా కాలం కలిసి రాలేదు అని అంటున్నారు. ఇపుడు చూస్తే అదంతా పోయింది అని అంటున్నారు. రానున్న రోజులు అన్నీ రాహుల్ గాంధీకి మంచి రోజులే అని అంటున్నారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీ. వంద దాకా ఎంపీలు ఉన్న పార్టీ. రానున్న కాలంలో గుజరాత్ ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ హిమాచల్ ప్రదేశ్, అసోం వంటి రాష్ట్రాలలో బీజేపీతో ముఖా ముఖీ తలపడే సత్తా కాంగ్రెస్ కే ఉందని అంటున్నారు. దాంతో పాటు భారత్ జోడో యాత్రను రెండు విడతలుగా చేసి రాహుల్ కాంగ్రెస్ గ్రాఫ్ పెంచారు. దాంతో పాటు తన గ్రాఫ్ ని పొలిటికల్ ఇమేజ్ ని కూడా పెంచుకున్నారు. రాహుల్ పాదయాత్ర ఫలితంగా ఉత్తరాదిన రాజకీయ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది అని అంటున్నారు. రాహుల్ లోని నాయకత్వ లక్షణాలను ఇపుడు జనాలు గుర్తించారు. అలాగే కాంగ్రెస్ మిత్రులు కూడా గుర్తించారు అని అంటున్నారు. దానికి ఉదాహరణ రెండవ మాట లేకుండా ఆయనకే ప్రధాన ప్రతిపక్ష స్థానం అప్పగించే విషయంలో ఇండియా కూటమి సహకరించడం.ఒక విధంగా వెయిటింగ్ ప్రైమ్ మినిస్టర్ గా రాహుల్ గాంధీ ఉన్నారు. రానున్న కాలంలో రాహుల్ తన దూకుడుని మరింతగా పెంచుతారని అంటున్నారు. ఈ అయిదేళ్ళ కాలం మోడీ సర్కార్ పాలిస్తే అది అద్భుతమే అవుతుందని ఇండియా కూటమి అంటోంది. ఈ మధ్యలో ఏమైనా ఇబ్బందులు వస్తే ఈ టెర్మ్ లోనే రాహుల్ ప్రధాని అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. మొత్తానికి రాహుల్ అయిదున్నర పదుల వయసులో దేశానికి ప్రధాని అవుతారా అన్నదే ఢిల్లీ వర్గాలలో కొత్త చర్చగా ఉంది అంటున్నారు.

# ఇక ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే



హైదరాబాద్, రెంటికి చెడ్డ రేవడి అంటారు...అంటే ఎటూ కాకుండా పోవడం అన్న సామెత. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెసిఆర్‌ల పరిస్థితి ఇలాగే ఉంది. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డారు. ఎందుకు కొరగాకుండా పోయారు. ఇప్పుడున్న వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. ఇలా అంతా కెసిఆర్‌ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకు కూడా పరిమితం కాక తప్పడం లేదు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేశారు. రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సిన్హ్ వాఘేలా లాంటి వారు కూడా తెలంగాణకు వచ్చి వెళ్లారు. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. రెండు దశాబ్దాల క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొద్దికాలం పనిచేసిన శంకర్ సిన్హ్ వాఘేలాను ఆ రాష్ట్ర ప్రజలే మరచిపోయి ఉంటారు. ఇలాంటి వారందరినీ పోగేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుంటున్న కేసీఆర్‌ను చూసి బిఆర్ఎస్ నేతలు కెసిఆర్‌ను భావి ప్రధాని అంటూ పొగిడారు. కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నానని, త్వరలోనే కేంద్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని పలుబహిరంగ సభలో కేసీఆర్ చెప్పుకొచ్చారు. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు గట్టిగా నమ్మారు. భావి ప్రధాని అంటూ డబ్బాలు కొట్టారు. మునుగోడు ఉప ఎన్నికతో అప్పటికి కమ్యూనిస్టులు దగ్గరయ్యారు. అయితే వారిదీ కంచం,మంచం పొత్తు లాంటిదే. కెసిఆర్ రంగు తెలియడంతో వారు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు తాను దూరం పెట్టిన కమ్యూనిస్టులను మునుగోడు కోసం అక్కున చేర్చుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరకేంగా కాంగ్రెస్ కూటమిని బలోపేతం చేయడంలో అన్ని పార్టీలు కలిసి పోయాయి. కొందరు బిజెపితోనే ఉండిపోయారు. ఈ రెండు కూటములను కాదని ఉన్న కెసిఆర్, జగన్ నష్టపోయారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకున్నారు. గత ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ మంచి ఇమేజ్‌తో అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు 2018 నాటి పరిస్థితి ఏ మాత్రం లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు అయినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేరటం లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. అందుకే విపక్ష కాంగ్రెస్ గతంలోఎన్నడూలేని రీతిలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో భారీ ఎత్తున అవినీతి జగిందని విమర్శలు చేసింది. మిషన్ కాకతీయ కూడా అక్రమాల పుట్టగా మారిందని తీవ్రమైన ఆరోపణలు గుప్పించింది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చి ప్రచారం చేసింది. ఇవన్నీ పనిచేశాయి. కెసిఆర్ కిందపడక తప్పలేదు. ఏపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

# వైసీపీలో పొగ పెడుతున్నారా? రాజీనామా బాటలో బాలినేని?



అమరావతి, జగన్ పార్టీలో ఏం జరుగుతోంది? దాదాపు అరడజను మంది నేతలు గోడ దూకేందుకు సిద్ధమయ్యారా? ఎందుకు అధినేత సైలెంట్‌గా ఉన్నారు? నేతలను ఆపేందుకు కనీసం ప్రయత్నాలు చేయలేదా? కొంతమంది నేతలు పార్టీలో ఉండకుండా పొగ బెడుతున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.అధికారంలో ఉన్నంతసేపు అధికార పార్టీ గురించి ఏ విషయం బయటకురాదు.

ఒక్కసారి అధికారం కోల్పోయాక అనేక సమస్యలు వెంటాడుతాయి. అందరికంటే ముందుగా చెప్పుకోవాల్సింది ఉమ్మడి ప్రకాశం జిల్లా. వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆయన తమ పార్టీకి రాజీనామా చేయాలని భావించినా, కొంతమంది కన్విన్స్ చేయడంతో వెనక్కితగ్గారు. ఎన్నికల ఫలితాల తర్వాత మీడియా ముందుకు రాలేదాయన.బాలినేనిని పార్టీ నుంచి బయటకు పంపే ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు జోరందుకున్నాయి. పార్టీ ఓటమి తర్వాత హైదరాబాద్ నుంచి ఒంగోలుకు వచ్చారాయన. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని తిరిగి ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా నియమించేందుకు తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయి.ప్రస్తుతం అధ్యక్షుడిగా వున్న జంకె వెంకటరెడ్డి పనితీరు అంతంత మాత్రమే ఉండడంతో ఆయన స్థానంలో చెవిరెడ్డిని నియమించేందుకు మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలిసిన తర్వాత బాలినేని కాసింత ఆగ్రహంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. వైసీపీ హైకమాండ్ మార్చాలనుకుంటే మిగతా జిల్లాల అధినేతలను మార్చాలని, మా జిల్లాలో కనీసం కొన్నైనా పార్టీకి సీట్లు వచ్చాయని, మిగతా జిల్లాల్లో అదీ కూడా లేదన్నారట.చెవిరెడ్డి రాకను బాలినేనితోపాటు చాలామంది సీనియర్లు వ్యతిరేకిస్తున్నారు. అదే జరిగితే తాను పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమేనని అధిష్టానానికి వర్తమానం పంపారట బాలినేని. దీంతో కీలక నేత రంగంలోకి దిగి ఆయన్ని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో బాలినేని సోమవారం ఒంగోలుకు వచ్చారు. ఒంగోలు వ్యవహారాన్ని పరిశీలిస్తున్న ఆ పార్టీ నేతలు, ఈ లెక్కన మిగతా జిల్లాల నేతలకు పదవీ గండం తప్పదంటూ చర్చించుకుంటున్నారు.

# బీద విద్యార్థినికి 55000 ఆర్థిక సహాయం



ఉత్తనూరు శిరీష అనే అమ్మాయి పై చదువుల నిమిత్తం 55 వేల రూపాయలు శ్రీ వాసవి సేవా సమితి సభ్యుల సహకారంతో శ్రీ వాసవి సేవాసమితి జాతి అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి హైదరాబాదులోని సీనియర్ సినీ ఆర్టిస్టు శ్రీ వాసవి సేవా సమితి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య సలహాదారులు పసునూరి శ్రీనివాసులు చేతుల మీదుగా అమౌంటు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవాసమితి ద్వారా జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరం నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పటివరకు ఎలాంటి సభ్యత్వం లేకుండా సభ్యుల సహకారంతో నా చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించినందుకు వారికి నా అభినందనలు ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల ప్రతినిధి బలబద్ర వెంకటరాజా మరియు తెలంగాణ రాష్ట్ర నాయకుడు సీనియర్ జర్నలిస్టు సాయిరాం అమ్మాయి తండ్రి కొత్తలూరు వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విభజన రాజకీయాలకు కాలం చెల్లింది



కరీంనగర్:దేశాన్ని, ప్రజల్ని మతం ప్రాతిపదికగా విభజించి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలన్న నీచమైన రాజకీయాలు ఇక ఎంతమాత్రం చెల్లవని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) జోనల్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్ అన్నారు. ఎల్ఐసీలోని అతిపెద్ద యూనియన్ ఏఐఐఈఏ కరీంనగర్ డివిజన్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ 28వ మహాసభలు ఆదివారం అట్టహాసంగా కరీంనగర్ జిల్లా కేంద్రలంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ప్రారంభమయ్యాయి. కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు. దేశంలో, ఆ మాటకొస్తే ప్రపంచంలోనే ఎన్నికలను ఇంత అట్టడుగు స్థాయికి దిగజారేలా ఒక ప్రధానమంత్రి ప్రజలను ఆకర్షించడానికి మతాన్ని ఒక కీలకమైన అంశంగా తన ఉపన్యాసాల్లో ప్రస్తావిస్తూ ప్రజల్ని అవమానపరిచేలా, కించపరిచేలా వ్యవహరించడం వివాదాస్పదమైందన్నారు. అయినా చైతన్యవంతమైన ప్రజలు ఏ విభజన రాజకీయాలకు తావివ్వకుండా 400 సీట్లను ఆశించిన బీజేపీకి భంగపాటు కలిగించే విధంగా 240 సీట్లకు పరిమితం చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది ఒక గొప్ప మార్పునకు సంకేతంగా భావించాలని తెలిపారు. అలాగే ఒక బలమైన ప్రతిపక్షం ఆధ్వర్యంలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి రక్షణ కలుగుతుందనే నమ్మకం బలపడిందని తెలిపారు.ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వానికి పరిమితమైన మెజారిటీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఇన్సూరెన్స్‌లో సంస్కరణలు తీసుకొస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ ద్వారా తీసుకొచ్చే మార్పులన్నీ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీని నిర్వీర్యం చేస్తూ ఏమాత్రం ప్రజల సంక్షేమం పట్టని ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తోడ్పాటు లేకపోయినా జూన్‌తో ముగిసిన త్రైమాసికానికి ఎల్ఐసీ అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ మార్కెట్ లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని తెలిపారు. ఏఐఐఈఏ నిర్విరామ కృషి ఫలితంగానే 17శాతం వేతన సవరణ సాధించుకున్నట్టు తెలిపారు. ముఖ్యంగా వేతన సవరణకు ఆయువుపట్టు లాంటి బేసిక్ లోడింగ్‌లో తిరుగులేని పురోగతి సాధించుకున్నట్టు చెప్పారు. బీమా తదితర రంగాల్లో పెను సంక్షోభం ఏర్పడుతుందని, ప్రజాస్వామిక హక్కుల్లో భాగమైన ట్రేడ్ యూనియన్ హక్కుల ఉల్లంఘనపై సమిష్టి పోరాటం చేయాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని, మద్దతును కాపాడుకుంటూ ప్రభుత్వ కుట్రల నుంచి ఎల్ఐసీని రక్షించి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడానికి 74 సంవత్సరాలుగా కృషిచేస్తున్నట్టు తెలిపారు.రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపోరాటాల ముందు ఏ ప్రభుత్వమైనా దిగదుడుపే అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిపై ఈడీ, ఐటీ, సీబీఐతో దాడులు చేయిస్తూ, అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. ఎల్ఐసీని నిర్వర్యం చేసే కుట్ర జరుగుతుందని, దాన్ని కాపాడుకోవడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ మహాసభలు పలు తీర్మానాలు చేశారు. ఇన్సూరెన్స్ ప్రీమియం మీద విధిస్తున్న 18శాతం జీఎస్టీని వెంటనే ఎత్తివేయాలని, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. క్లాస్ 3, 4 క్యాడర్లలో ఉద్యోగ నియామకాల్ని వెంటనే చేపట్టాలని, ఏఐఐఈఏకు వెంటనే గుర్తింపు ఇవ్వాలని, కార్మికులకు రూ.26వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఐసీఈయూ కరీంనగర్ డివిజన్ నూతన అధ్యక్షునిగా ఎ.రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా వి.వామన్‌రావు, ఉపాధ్యక్షులుగా డి.సూర్యకళ, సంయుక్త కార్యదర్శులుగా పి.బసవేశ్వర్, సి.అనుపమ, ఆర్.రాజేశం, కోశాధికారిగా యం.శ్రీలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, పదవీ విరమణ పొందిన ప్రస్తుత అధ్యక్షులు రవీంద్రనాథ్‌ను ఈ సందర్భంగా జోనల్, డివిజనల్ నాయకత్వం అన్ని శాఖల నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు.

# వందే భారత్ స్లీపర్ రైలు వచ్చేస్తున్నది..!



హైదరాబాద్, భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో పరుగులు తీస్తున్న సెమీ హైస్పీడ్ రైళ్లకు ఫుల్ డిమాండ్ ఉన్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ వందే భారత్ స్లీపర్ రైళ్లను తీసుకురాబోతున్నది. ప్రస్తుతం ఈ రైళ్లకు సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో పరుగులు తీస్తున్న సెమీ హైస్పీడ్ రైళ్లకు ఫుల్ డిమాండ్ ఉన్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ వందే భారత్ స్లీపర్ రైళ్లను తీసుకురాబోతున్నది. ప్రస్తుతం ఈ రైళ్లకు సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. ఆగస్టు 15న తొలి వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ అత్యాధునిక ప్రపంచ స్థాయి సదుపాయాలతో తీసుకురాబోతున్న స్లీపర్ తొలి రోజు దక్షిణ మధ్య రైల్వేకు కేటాయించినట్లు సమాచారం. సమాచారం మేరకు.. వందేభారత్ స్లీపర్ రైలును కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ల నుంచి ప్రారంభించే ఆలోచనలో దక్షిణ మధ్య రైల్వే ఉన్నట్లు తెలుస్తున్నది.కాచిగూడ – విశాఖపట్నం, కాచిగూడ – తిరుపతి, సికింద్రాబాద్ – పుణే మధ్య వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే కసరత్తు చేస్తున్నది. కొత్త వందే భారత్ స్లీపర్ రైలులో 16 కోచ్‌లు ఉంటాయి. రైళ్లు కేవలం రాత్రి సమయాల్లో మాత్రమే నడిచే అవకాశం ఉంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ కోచ్‌లు ఉండనున్న సంగతి తెలిసిందే. టికెట్ ధరలు అందరికీ అందుబాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. కొత్త వందే భారత్ స్లీపర్ గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో నడిచే అవకాశం ఉంది. రైలు బయట డిజైన్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను పోలి ఉంటుంది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లలో ప్రయాణికులకు 823 బెర్త్‌లు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ రైలులో ప్రయాణీకులకు విమానం లాంటి సౌకర్యాలు కల్పిస్తారు. భోజనం, తాగునీరు అందించేందుకు చిన్నగది ఉంటుంది.వెలుపలి భాగంలో ఆటోమేటిక్ డోర్ ఇస్టమ్ ఉంటాయి. ఒడోర్‌లెస్ టాయ్‌లెట్స్ సౌకర్యాలతో ఉంటుంది. ట్రైన్ మొత్తం పూర్తిగా సౌండ్ ప్రూఫ్‌గా ఉండడంతో బయట నుంచి ఎలాంటి శబ్దాలు లోపలికి రావు. దాంతో రాత్రి సమయంలో ప్రయాణికులు హాయిగా నిద్రించేందుకు అవకాశం దొరకనున్నది. అదే సమయంలో వందే భారత్ మెట్రో సైతం ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ఈ రైళ్లు కాన్పూర్ – లక్నో, ఢిల్లీ – మీరట్, ముంబయి – లోనావాలా, వారణాసి – ప్రయాగ్‌రాజ్, పూరి – భువనేశ్వర్, ఆగ్రా – మథుర మధ్య నడిచే అవకాశం ఉన్నది. ఒక్కో కోచ్‌లో 250 మంది సులభంగా ప్రయాణించవచ్చని తెలుస్తున్నది. వందే భారత్ మెట్రో రైలు ట్రయల్ రన్‌ను త్వరలో రైల్వే నిర్వహించనున్నది.

## ఎపిలో ప్రకృతి వ్యవసానికి ప్రోత్సాహం

అమరావతి,ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. 60 లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయానికి 'గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ' అవార్డు వచ్చిన సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 60 లక్షల మందికి ఈ విధానం చేరువ చేయాలన్న సంకల్పంతో ఉన్నామని వివరించారు. ంఖఅఔఈ చేస్తున్న కృషి, పనితీరును గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినందుకు పోర్చుగల్‌కు చెందిన 'కలుస్ట్ గుల్బెంకియన్ ఫౌండేషన్' కు, అవార్డు ప్రకటించిన జ్యూరీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com